# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## సంగ్రహం

73వ రాజ్యాంగ సవరణ చట్టము వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు సంబంధించిన అధికారాలు, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయింపు – ఉత్తర్వులు జారీ

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ(బి2)**

**జి.ఓ.ఎమ్.ఎస్ నెం.35** **తేది: 24.12.07.**

1.జి.ఓ.ఎమ్.ఎస్.నెం.26, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ(బి2) తేది:12.9.2007

2.ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఆర్థికశాఖ, డి.ఓ.లె.నెం.25438–ఎ/159/టిఎఫ్ఆర్ –॥ శాఖ, తేది:31.10.2002

3. సంచాలకుల నుండి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఎల్.ఆర్సి.నెం.జి/1888/06, తేది:7.11.2007 మరియు 21.11.2007.

**ఉత్తర్వు:**

గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదం చేసే విధంగా పంచాయితీరాజ్ సంస్థలను పునర్జీవన, బలోపేతం చేయుటకు 73వ రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తుంది. ఈ లక్ష్యసిద్ధికై 73వ రాజ్యాంగ సవరణ చట్టం అధికారాలను, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించే వీలు కల్గిస్తుంది. దీని ద్వారా ఇవి స్వయం పరిపాలక స్థానిక సంస్థలుగా ఈ క్రింది విషయాలలో పని చేయగలుగుతాయి.

ఎ) సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిల కొరకు ప్రణాళికల రచన

బి) 11వ షెడ్యూలులో పొందు పరచిన అంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ఉద్దేశించిన పథకాల అమలు

2) రాజ్యాంగంలోని స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ 1994 చట్టం చేయబడింది (1994 సం॥లోని 13వ చట్టం). పంచాయితీరాజ్ సంస్థలకు అధికారులను బదిలీ చేసే బ్లూ ప్రింట్ ప్రణాళిక చేయుటకై భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ 7 రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడియారిటి సూత్రం క్రింద పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించవలసిన 10 ప్రధాన శాఖలకు సంబంధించిన అంశాలను ఆయా సంస్థలు నిర్వహించు విధుల ఆధారంగా గుర్తించింది.

3) సంబంధితశాఖల ప్రస్తుత వ్యవస్థ పని తీరును సమీక్షించుటకు మరియు యాక్టివిటీమ్యాపింగ్ ఆధారంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయవలసిన అధికారాలు, విధులు,బాధ్యతలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయుటకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

టాస్క్‌ఫోర్స్ కమిటీవారి సిఫార్సులను పరిశీలించుటకై మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేసింది. ఈ మంత్రివర్గ ఉపసంఘం టాస్క్‌ఫోర్సు కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించినది.

**బదిలీచేయవలసిన అంశాలు:**

4) టాస్క్ ఫోర్స్ సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన ఈ క్రింది అంశాలకు సంబంధింన బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీచేయడమైనది.

ఎ) వసతిగృహ భవనాల మరమ్మత్తులు

బి) కులాంతర వివాహం చేసుకొనే వారికి ప్రోత్సాహం

సి) వసతి గృహములో విద్యార్థులను చేర్పించుట.

డి) హాస్టల్‌లో ఉండే వారికి యూనిఫాం దుస్తులు

ఇ) ఆరోగ్యం మరియు పరిశుభ్రత

5) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీచేయబడిన పై అన్ని కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన వార్షిక ప్రణాళిక తయారు బాధ్యతను ఆయా స్థాయిలలో గల పంచాయితీ రాజ్ సంస్థలు తయారు చేయవలెను. విభిన్న పంచాయితీరాజ్ సంస్థల మధ్య వీటి పంపిణీ అనుబంధంలో చూపబడింది.(నిధులతో సహా)

**నిధుల విడుదల:**

6) ఆర్థికశాఖ వారు సంబంధిత శాఖాధిపతుల పేరుతో బడ్జెట్ జారీచేయు ఉత్తర్వులను పంపుతారు. పంచాయితీరాజ్ సంస్థల కార్యకలాపాలకు అవసరమైన నిధులలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను సంబంధిత పంచాయితీరాజ్ సంస్థల పి.డి అకౌంట్స్‌కు సర్దుబాటు చేస్తారు. (జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీ) కేంద్ర ప్రభుత్వ వాటాను సంబంధిత జిల్లాస్థాయి పంచాయితీరాజ్ సంస్థ సేవింగ్స్ అకౌంట్‌లోనికి సర్దుబాటు చేయడం జరుగుతుంది. ఈ నిధుల వినియోగం ఆయా శాఖాదిపతుల పర్యవేక్షణలో జరుగుతుంది.

**<u>అకౌంటింగ్ మరియు ఆడిటింగ్:</u>**

7) బదిలీ చేయబడిన నిధుల వినియోగం,జవాబుదారీతనం, ఆడిటింగ్, రికన్సిలియేషన్‌ను చేయించుట పంచాయితీరాజ్ సంస్థల బాధ్యత.

సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖా వారికి నిధుల వినియోగానికి సంబంధించిన వినియోగపత్రమును పంచాయితీరాజ్ సంస్థలు సమర్పించాలి. బదిలీ చేయబడిన అంశాలకు సంబంధించిన నిధుల అకౌంట్‌ల నిర్వహణ, వగైరా అన్నీ కూడా ఈ క్రింద తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం తయారుచేసుకోవాలి. ( G.O.Ms.No172 PR&RD (Accounts.1) Dept, dt: 16.05.05 A.P Academy of Rural Development)

**<u>సామర్థ్యం పెంపుదల:</u>**

8) పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించవలసిన ఈ రకమైన అకౌంట్‌ల నిర్వహణ & ఆడిటింగ్ రీకన్సీలియేషన్ మొదలైన అన్ని అంశాలకు సంబంధించిన సామర్థ్య పెంపుదల బాధ్యతను ఎపి.అకాడమి ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డు) చేపడుతుంది.

9) పై బదలాయించిన అంశాలకు సంబందించిన పథకాల అమలుకు కావలసిన శిక్షణా సామగ్రిని సంబంధిత శాఖాధిపతి తయారుచేసి అపార్డు కమీషనర్ వారి సహకారముతో పంచాయితీరాజ్ సంస్థలను బలోపేతము చేయుటను చేపట్టుదురు.

10) వెనుకబడిన తరగతులు సంక్షేమశాఖకు సంబందించిన ఉద్యోగులు పై బదలాయించిన అంశాలకు సంబందించి పంచాయితీరాజ్ సంస్థలకు రిపోర్టు చేస్తారు.

**<u>సాధారణ సూచనలు:</u>**

11) వెనుకబడిన తరగతులు సంక్షేమశాఖ చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించుటకు, తనిఖీ మరియు పర్యవేక్షించుటకు పంచాయితీరాజ్ సంస్థలకు అధికారము కలదు. పై తనఖీలయందు ఇచ్చు సలహాలపై ఆయా శాఖాధిపతులు శాఖాపరమైన చర్యలు తీసుకొని, తాము తీసుకున్న చర్యల నివేదికను ఆయా పంచాయితీ రాజ్ సంస్థలకు పంపవలసిన బాధ్యత ఆశాఖాదికారులపై యున్నది.

12) లబ్దిదారులకు, సర్వీస్ శాఖలకు మధ్య మెరుగైన సమన్వయం సంబంధాలను పెంపొందించుటకు సేవల సమర్థంగా అందుబాటులో ఉంచుటకు కీలకమైన లోటుపాట్లను భర్తీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

13) అమలులో ఉన్న అన్ని సూచనలను, ఉత్తర్వులను తెలుగులో తర్జుమా చేసి ఎన్నికైన ప్రతినిధులకు పంపిణీ చేయాలి.

పై విధంగా సంబందింత శాఖాదిపతి అవసరమైన తగు చర్యలు చేపడతారు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వు ప్రకారం)

**సత్యనారాయణరావు**
**(ప్రభుత్వ కార్యదర్శి)**

- సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమం
- వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్పోరేషన్, హైదరాబాద్
- జిల్లా కలెక్టర్‌లకు,
- జిల్లాపరిషత్ కార్యనిర్వహణాధికారులకు, ఆ.ప్ర
- జిల్లా ప్లానింగ్ ఆఫీసర్స్, ఆ.ప్ర
- సంబంధిత అధికారులకు